17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,8 మార్చి 2024

తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శైవక్షేత్రాల్లో అల్పాహారం

విజయరాయిలో 80 వేల మందికి 3రకాల ఆహారం పంపిణీ

పెదవేగి,మేజర్‌న్యూస్ : మహా శివరాత్రిని పురస్కరించుకుని జిల్లా లోని ప్రముఖ శైవక్షేత్రాల్లో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాట్లు చేశామని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాం జనేయచౌదరి (తపనచౌదరి) తెలిపారు. బలిపే పుణ్యక్షేత్రానికివచ్చేభక్తులకోసం 80వేలమందికి విజయరాయిలో మూడు రకాల అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు.

అలాగే పోలవరం మండలం పట్టిసీమ, జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి, కలిదిండి మండలం భోగేశ్వరం శైవక్షేత్రాల్లో పెద్దఎత్తున అల్పాహారం ఏర్పాటు చేశామని చెప్పారు. దీంతోపాటు మజ్జిగ, మం చినీటి సరఫరా ఏర్పాట్లుకూడా చేశామని ఆయన తెలిపారు.

ఎస్‌టి సామాజిక వర్గం అంటే అంత చులకనా?

ఏఎంసీలో ప్రోటోకాల్ వివాదం !

పాలకొల్లు, మేజర్‌న్యూస్: స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ కమిటీ ఆవరణలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. మాజీ ఏఎంసీ చైర్మన్ ఏకలవ్య సామాజిక వర్గానికి చెందిన వారికి రిజర్వుడ్ అయింది, ప్రస్తుతం ఎస్ టీ మహిళా రిజర్వేషన్ కావడంతో సాలా నరసయ్య భార్య దేవి చైర్మన్ గా నియమితులయ్యారు, అయితే విగ్రహాల శిలాఫలకాలపై ప్రోటోకాల్ ప్రకారం ఆమె పేరు వేయకుండా అగ్రవర్ణాలకు చెందిన వారు ఆధిపత్యం ప్రదర్శించడంతో ఏకలవ్య సామాజిక వర్గానికి చెందిన వర్గీయులు ఒక్కసారిగా కంగుతిన్నారు, సభా ప్రాంగణం వద్ద రచ్చ రచ్చ అయ్యింది, వైస్ చైర్మన్, క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన డిటిడిసి బాబు పేరు పైన పెట్టడంఅక్కడ చర్చనీయాంశంగా మారింది, అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచారని, కుల వివక్షత ఇంకా కొనసాగుతుందని అనడంలో ఇదే నిదర్శనం అని ఆ వర్గీయులు వాపోయారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

రాజకీయ పార్టీలు,అభ్యర్థులు..కచ్చితంగా ఈ నిబంధన అమలు చేయాలి

ఎన్నికల్లో పోటీచేసే ఆయా వర్గాల అభ్యర్థులకు పాత కుల ధృవీకరణ పత్రం చాలు

ఏలూరు,మేజర్‌న్యూస్: రానున్న సాధారణ ఎన్నికల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రక్రియ, ఎంసిసి, నామినేషన్ విధానం, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ, ఎంసి ఎంసి తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన నేతల రమేష్ బాబు(బిఎస్పీ), ఎన్ నారాయమరావు(ఆమ్ ఆద్మీ), శ్రీధర్(బిజేపి), పి. ఆదిశేషు (సిపిఎం), ఎస్ అచ్యుతబాబు (టిడిపి), డి.సూర్యం(వైఎస్ఆర్ సిపి), జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, కలెక్టరేట్ ఏవో కె.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసే ఆయా వర్గాల అభ్యర్థులు తమవద్దనున్న కులధృవీకరణపత్రాలను సమర్పించ వచ్చన్నారు.ఎన్నికల ప్రక్రియలో ఏరూపంలోకూడాఎక్కడావాలంటీర్లను వినియోగించ కూడదని ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాలే ప్రామాణికంగా అమలు చేయాలన్నారు. నామినేషన్ సమయంలో ప్రతి అంశాన్ని క్షుణంగాపరిశీలించాలేతప్పాసరైనకారణంలేకుండా తిరస్కరించకూడదన్నారు. నామినేషన్ వేసిన రోజునే ఆయా అభ్యర్థుల నామినేషన్లను ప్రాథమికంగా స్క్రూట్ని జరిపి ఏమైనా లోపాలు ఉంటే సరిచేయించాలన్నారు. దరఖాస్తులో ప్రతీ కాలం పూరింపబడేలా చూడాలన్నారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చి పోటీచేసే అభ్యర్థులు సర్టిఫైడ్ ఆబ్ స్ట్రాట్ తీసుకురావాలన్నారు. మాక్ పోల్ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని మాక్ పోల్ పూర్తయిన వెంటనే రిజక్ట్ బటన్ క్లియర్ చేయాలన్నారు. ఒకే అభ్యర్థి రెండు నియోజకవర్గాలకు మించి పోటీ చేసేందుకు ఆస్కారం లేదన్నారు. నామినేషన్ ముందు ఎన్నికల ఖర్చులకోసం కొత్త బ్యాంక్ అక్కౌంట్ ప్రారంభించి ఆ అక్కౌంట్ ద్వారానే ఎన్నికల వ్యయం చేయాల్సివుంటుందన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటినుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. హోం ఓటింగ్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేవలం మంచం నుండి కదలలేని స్థితిలో ఉన్నవారుతప్ప ఎక్కువగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించు కోవడానికే ప్రాధాన్యతనిచ్చేలాగా చూడాలన్నారు. మాక్ పోల్ కు సంబంధించి పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకే ఆయా పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరయ్యేలా చూడాలన్నారు. తాజా నామినేషన్ పత్రాలనే వినియోగించాలన్నారు. క్రిమినల్ కేసులకు సంబంధించి అఫిడవిట్‌లో పూర్తిసమాచారం సమర్పించాల్సి వుంటుందన్నారు. నామినేషన్ల పరిశీలన సమయంలో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు హాజరవటం చాలా మంచిదని ఆమె సూచించారు.అభ్యర్థి నామినేషన్ ప్రతిపాదించేవారు సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటుహక్కు కలిగియుండాలన్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా వున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు తాత్కాలిక వలస వెళ్లనవారు తిరిగి తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి మాట్లాడుతూ జిల్లా 1743 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిలో 21 చోట్ల లొకేషన్ మార్పు, 186 చోట్ల పేరు మార్పులకు ప్రతిపాధనలు వున్నాయని వాటిని సమావేశం ఆమోదానికి సమర్పించారు. సందర్భంగా మాస్టర్ ట్రైనింగ్ యం.చక్రపాణి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్,కౌంటింగ్ సమయాల్లో పాటించాల్సిన నియమ నిబంధనలు, ఎంసి ఎంసి నిబంధనలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేయాలి

-'నేను సిద్ధం - మా బూత్ సిద్ధం'లో హెూంమంత్రి తానేటి వనిత

ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నేను సిద్ధమని.. బూత్ స్థాయిలోతమఏజెంట్లు,కార్యకర్తలంతాసిద్ధంగా ఉన్నారని రాష్ట్ర హెూం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితతెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకా తిరుమల మండలానికి చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. బుధవారం రాత్రి స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహించారు. ట్వంటీ ట్వంటీ ఫోర్.. జగనన్న వన్స్ మోర్ అని హెూంమంత్రి తానేటి వనిత నినాదాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో బూత్ లెవెల్ ఏజెంట్లుచాలాప్రధానపాత్ర పోషిస్తార న్నారు. నకిలీ ఓట్లు, దొంగ ఓట్లు లేకుండా అందరి బాధ్యతతో పనిచేయాలని దిశానిర్దేశంచేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నాయకులు,కార్యకర్తలుసిద్ధంగా ఉన్నారన్నా రు. ప్రతిపక్ష పార్టీలు కొన్ని జగనన్న ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నాయని, వాటిని ధైర్యంగా తిప్పికొట్టాలని ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వేంకటేశ్వరరావు (జీవీ),మండలస్థానిక ప్రజాప్రతినిధు లు, నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

భారీగా ఎర్రచందనం పట్టివేత

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని పంగిడిగూడెం గ్రామం వద్ద బుధవారం రాత్రి స్థానిక ఎస్సై సతీష్ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీల్లో భాగంగా ఐచర్ వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనంలో పాత ఫర్నిచర్ మధ్యలో మూడున్నర టన్నులు ఎర్రచందనాన్ని గుర్తించారు. నరసాపురం నుండి ఢిల్లీకి డీఎ ల్ 1ఎం ఏ 75 74 భారీ కంటైనర్ తో పాటు ఎస్కార్ట్ గా ఉన్న షిఫ్ట్ డిజైర్ విస్టా కారు, ఐదుగురు వ్యక్తులను ఫారెస్ట్ అధికారులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

వైఎస్ఆర్ చేయూత కింద జిల్లాలో

1,14,874 మందికి రూ. 215.39 కోట్లు

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు, మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో వై.ఎస్.ఆర్. చేయూత పథకం 4వ విడత సాయం కింద 1,14,874 మంది అర్హులైన లబ్దిదారులకు రూ. 215.39 కోట్లను మహిళల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు.

గురువారం ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, డిఆర్ డిఏ పిడి డా.ఆర్‌విజయరాజు, మెప్మా పీడీ ఇమ్మానియేల్, పశు సంవర్ధకశాఖ జెడి డా. జి. నెహ్రూబాబు, పలువురు చేయూత లబ్దిదారులుతో కలిసిఅనకాపల్లిజిల్లా కశింకోట మండలం పిసినికాడ నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాల్గో విడత చేయూత పథకం ప్రారంభ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.ఈసందర్భంగా ముఖ్య మంత్రి పిసినికాడ నుంచి సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కినఅనంతరం ఏలూరు జిల్లాకు సంబంధించిన 4వవిడత వై.ఎస్.ఆర్.చేయూత పథకం కింద 1,14,874 మంది బ్యాంకు ఖాతాలకు 215.39 కోట్ల రూపాయలను జమ చేసిన నమూనా చెక్కును జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ చేతులమీదుగా లబ్ధిదారు లకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగడానికి చిన్న తరహా వ్యాపారాలు, పాడి గేదెలు, గొర్రెలు,బట్టలు,కిరాణా షాపులు తదితర వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని కుటుంబ జీవనోపాదిని మెరుగుపరుచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా వై.ఎస్.ఆర్. చేయూత పథకం ద్వారా బి.సి.,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ మహిళలకు ఏడాదికి రూ. 18,750 ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 3 విడతల్లో చేయూత ఆర్థిక సాయం కింద రూ. 561.53 కోట్లు అందించగా ఈ రోజు 4వ విడత సాయం కింద రూ. 215.39 కోట్లు అందించడం జరిగిందన్నారు.వై.ఎస్.ఆర్. చేయూత 4వవిడతలో ఏలూరు జిల్లాలోచింతలపూడి నియోజకవర్గం లో 18,089 మంది మహిళలకు రూ. 33.92 కోట్లు, దెందులూరు నియోజకవర్గంలో 15,912 మందిమహిళలకు రూ.29.84కోట్లు, గోపాలపురం నియోజక వర్గంలోని ద్వారకా తిరుమల మండలంలో 4202 మంది మహిళలకు రూ. 7.88 కోట్లు, కైకలూరు నియోజకవర్గంలో 16107 మంది మహిళలకు రూ. 30.20 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలో 19131 మంది మహిళలకు రూ. 35.87 కోట్లు, పోలవరం నియోజకవర్గంలో 19063 మంది మహిళలకు రూ. 35.74 కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 10519 మంది మహిళలకు రూ. 19.72 కోట్లు, ఏలూరు నియోజకవర్గంలో 11851 మంది మహిళలకు రూ.22.22 కోట్లు విడుదల అయ్యాయన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - పెదకామనపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం : 0/2024 తేది : 05-03-2024

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదకామనపూడి గ్రామ పంచాయితీనకు 2024-25 సంవత్సరమునకు అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెల్పిన షెడ్యూల్డ్ దాఖలు పనులు నిర్వహించుటకుగాను సీల్డు టెండర్లు ది.12-03-2024వ తేదీ సాయంత్రం 02:30 గం.ల వరకూ గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని (లేదా) వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 3:00 గం. లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పి.డబ్ల్యు.యస్ పనులు నిర్వహణ - 1 వ్యక్తి	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1000/-(లేదా) తత్సమానమైన
2.	పారిశుధ్య పనులు నిర్వహణ - 1 వ్యక్తి	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1000/-(లేదా) తత్సమానమైన

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ సైదాల శ్రీనివాస్, సర్పంచ్
పెదకామనపూడి గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

సం॥ జి.రమేష్ , కార్యదర్శి
పెదకామనపూడి గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

పేదల అభ్యున్నతికి

ఆరు పథకాలు

పెదవేగి,మేజర్‌న్యూస్:టీడీపీ-జనసేన సంయుక్తంగా ప్రకటించిన ఆరు(సూపర్ సిక్స్) పథకాలు పేదల అభ్యున్నతికి దోహదపడతాయని టీడీపీ పెదవేగి మండల అధ్యక్షుడు బొప్పన సుధాకర్ అన్నారు. పెదవేగి మండలం బాపిరాజు గూడెంలో టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి టీడీపీ- జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. అభివృద్ధి పూర్తిగా నిలిచి పోయిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అవినీతి, అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని, దీనికి ప్రజలే తగిన ఫలితాన్ని అందిస్తారని ఆయన తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి, రాష్ట్ర మనుగడకు తిరిగి పునాది వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దాల సహదేవుడు, పులిచర్ల సుందరయ్య, తలకొండ ఆమలయ్య, బొప్పన మార్కండేయులు, పూర్ణచంద్ర రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

'గన్ని'కి మళ్ళీ సీటు ఇవ్వకపోతే

రాజీనామాలకు వెనుకాడం

నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తల ఆందోళన

ఏలూరు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పొత్తు ధర్మంతో పాటు గెలుపు ధర్మాన్ని సైతం దృష్టిలో ఉంచుకోవాలని, కార్యకర్తలఅభీష్టంమేరకు ఉంగుటూరు స్థానాన్ని టిడిపికి కేటాయించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కోరారు. ఉంగుటూరు అసెంబ్లీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,నాయకులు ఆ సీటును ఆశిస్తున్న గన్ని వీరాంజనేయులును గురువారం కలిశారు.ఈనేపథ్యంలో భీమడోలు లోని కళ్యాణమండపంలో నియోజక వర్గస్థాయి టిడిపి కార్యకర్తల నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని గురువారం సాయంత్రంనిర్వహించారు.ఈ సందర్భం గా పలువురు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కొందరు గన్నికి సీటు ఇవ్వకుంటే పార్టీకి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. మరికొందరు తమకు పసుపు రంగు కంటే గన్ని ముఖ్యమని అన్నారు. గ్రూపులు లేని ఉంగుటూరు నియోజకవర్గం లో తెలుగుదేశం తరపున విజయం సాధించే అవకాశం ఉన్న గన్నికి సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అధిష్టానం పొత్తు ఖరారు చేయటానికి ముందు ఏ పార్టీ తరపున ఎన్ని ఓట్లు బదలాయింపు జరిగే అవకాశం ఉందన్న విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలని కోరారు. వివిధ అంశాలను తెలియజేశారు. అనంతరం గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ, పొత్తులో భాగంగా ఉంగుటూరు సీటు కేటాయింపు విషయాన్ని తెలుగుదేశం అధిష్టానం పునః పరిశీలించాలని కోరారు. జనసేన పార్టీతో పొత్తుల విషయమై అభ్యంతరాలు లేనప్పటికీ టిడిపికి గెలుపుతధ్యమైన ఉంగుటూరు సీటు విషయమై పరిశీలించాలని కోరారు. గతంలో సైతం బీఫార్మ్ జారీ చేసే సమయంలో సైతం అభ్యర్థులు మారిన విషయాన్ని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాల కాలంలో పార్టీకి విధేయుడుగా పని చేశానని, పార్టీ అధికారంలో లేని సమయంలో కార్యకర్తల ఇబ్బంది ఎదుర్కొన్నప్పుడు వారికి అండగా ఉన్నామని తెలిపారు. తన విషయమై న్యాయం జరగకుంటే దీని ప్రభావం జిల్లా వ్యాప్తంగా టిడిపి పై ఉంటుందని తెలిపారు. 19 సీట్లు గల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనసేనపార్టీకి5సీట్లుమాత్రమే కేటాయించగా ,15 సీట్లు గలఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆరు సీట్లు కేటాయించడంఏ మేరకు సబబని ప్రశ్నించారు. కార్యకర్తల అభీష్టం మేరకు తాను నడుస్తానని వారి నిర్ణయాలు తనకు శిరోధార్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని టిడిపికి చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - పెదకామనపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం : 0/2024 తేది : 05-03-2024

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదకామనపూడి గ్రామ పంచాయితీనకు 2024-25 సంవత్సరమునకు అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెల్పిన షెడ్యూల్డ్ దాఖలు పనులు నిర్వహించుటకుగాను సీల్డు టెండర్లు ది.12-03-2024వ తేదీ సాయంత్రం 02:30 గం.ల వరకూ గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని (లేదా) వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 3:00 గం. లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పి.డబ్ల్యు.యస్ పనులు నిర్వహణ - 1 వ్యక్తి	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1000/-(లేదా) తత్సమానమైన
2.	పారిశుధ్య పనులు నిర్వహణ - 1 వ్యక్తి	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1000/-(లేదా) తత్సమానమైన

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ సైదాల శ్రీనివాస్, సర్పంచ్
పెదకామనపూడి గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

సం॥ జి.రమేష్ , కార్యదర్శి
పెదకామనపూడి గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

బొడ్డు,మాదు టీడీపి నాయకులకు ఘన నివాళులు అర్పించినఎం ఎల్ఏ,టీడీపి ఇంచార్జి పార్థసారథి

ఆగిరిపల్లి, మేజర్న్యూస్ :మండల మరిది నెక్కలం గొల్లగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాదు తిరుపతిరావు, సురవరం గ్రామం బొడ్డు సుభాష్ చంద్రబోస్ లు ఇరువురు గురువారం మరణిం చారు.ఈ విషయం తెలిసిన నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్థసారథి తిరుపతిరావు, చంద్రబోస్ మరణించిన నివాసానలకు వెళ్లి ఇరువురి బౌద్ధికగాయాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంభ్య సభ్యులతో మాట్లాడుతూ వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని, ధైర్యాన్నితెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరదల సాంబశివరావు, సురవరం గ్రామ మాజీ సర్పంచ్ సుబ్బరాజు, టిడిపి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షుడు అన్నే అప్పారావు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

డ్రైనేజీల మరమ్మతులపై దృష్టి సారించి సర్పంచ్

ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చావటపల్లి లక్ష్మి విక్టర్బాబు గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ ప్రదేశాలలో గురువారం డ్రైనేజీ వ్యవస్థ పై ప్రతేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా అగిరిపల్లి, శోభన పురం వెళ్లే రహదారి ప్రక్కన వున్నా డ్రైనేజిని జేసీబీ ట్రాక్టర్లతో పూడికల తీయుట ప్రారంభించి నారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి విక్టర్బాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర పనులతో, ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరోనా కష్టకాలంలో వాలంటీర్ల సేవలు బేస్

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్న్యూస్:కరోనాకష్టకాలంలోవాలంటీర్లుఆత్మ బంధువు లయ్యారు అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.నరసాపురం నియోజకవర్గం స్థాయిలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో మున్సిపల్ కమిషనర్ డా : కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వాలంటీర్లకు వందనం సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర, పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమమును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.నియోజకవర్గ స్థాయిలో వార్డు గ్రామ వాలంటీర్ల చెందిన విశేష సేవలు అందించిన వాలంటీర్లకు సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో వాలంటీర్ల సేవలు ఎన లేనివి అన్నారు. పాలనను ప్రజల ముంగిట కు తీసుకువెళ్లిన ఘనత వాలంటీర్లకు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలకు వైయస్ ఆర్సిపి ప్రభుత్వానికి స్పష్టమైన తేడా కనిపిస్తున్నది అన్నారు.పరిపాలనను ప్రజల గుమ్మం ముంగిటకు తేవడంలో ముఖ్యమంత్రి వాలంటరీ సచివాలయం వ్యవస్థ ద్వారా చేసిన ప్రయోగం వలన ప్రభుత్వం నుంచి అందే ఏసాయమైన ఎలాంటి పథకమైన ప్రజలు అందుకోవడం చాలా సులభతరం అయిందన్నారు.నామమాత్రపు గౌరవవేతనంతోపనిచేస్తున్న వాలంటీర్లకు ప్రోత్సాహంగా ఏట పనితీరును బట్టి ప్రభుత్వం నగదు పురస్కారాలను అందిస్తుంది అన్నారు.ఈఏడాది ఆ మొత్తాన్ని 50,శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయితీ మున్సిపాలిటీలో కనీసం 50 కుటుంబాలకు ఒక వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. ఒకటో తేదీన వేకువజామున లబ్ధిదారులకు పెన్షన్ ఇవ్వడం నుంచి ఎలాంటి ప్రభుత్వ పథకాన్ని అయినా జనం ఇంటి ముంగిటకు చేర్చడం చేస్తున్నారు అన్నారు.కరోనా కష్టకాలంలో వాలంటీరీలు ఆత్మ బంధువులయ్యారు అన్నారు. వైరస్ సోకిన వారికి మందులు ఆహారం ఇంటింటికి తీసుకువెళ్లి అందించి వారు కోలుకునే వరకు చూసుకుని ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఘనత వాలంటీర్లకు దక్కుతుంది అని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. అనంతరం వాలంటీరీల సేవా మిత్ర, సేవ రత్న, సేవ వజ్రా, సన్మానం చేసి పురస్కారాలను అందించారు.ముందుగా రూ:3.32, కోట్లతో నిర్మించిన ఆడిటోరియం (కళ్యాణమండపం)ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కామన నాగిని,మున్సిపల్ కమిషనర్డా:కె వెంకటేశ్వరరావు,రాష్ట్ర అగ్నికుల కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జడ్పి టి సిలు బొక్క రాధాకృష్ణ తిరుమని బాపూజీ, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు షేక్ బుల్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు ఏడిది కోట సత్యనారాయణ, పట్టణ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు భూసార జయ ప్రకాష్, దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు,సచివాలయంలో కన్వీనర్ గోరు సత్తిబాబు, వైస్ ఎంపీపీలు ఉంగరాలరమేష్నాయుడు, కైలా సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

వాడి- వేడిగా మండల సర్వసభ్య సమావేశం

కుక్కునూరు.మేజర్న్యూస్ : గురువారం నాడు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు చేబ్రోలు గీతావాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధికారులు వారి వారి ప్రగతి నివేదికను సమర్పించారు అనంతరం ఎంపిపి గీత వాణి మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ఉపాధ్యాయులు డిప్టేషన్ లపై వారివారి సొంత గ్రామాలకు తిరిగి వెళుతున్నారని అలాగే నాడు నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయని

అలాగే వేసవిలో నీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని వేసవిలో విద్యుత్ వారు లో వోల్టేజ్ సమస్య రాకుండా చూడాలని అలాగే క్రాస్ ప్రోగ్రాంకి సంబంధించి బోరు మెటీరియల్ కూడా త్వరగా తెప్పించుకోవాలని మండలంలో ప్రజలకు ఎటువంటి సమస్య లు రాకుండా అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టు గా డిద రామచంద్రరావు జడ్పిటిసి కుంజ నాగేశ్వరరావు స్థానిక సర్పంచ్ రావు మీన తాసిల్దార్ అచ్యుత కుమారి ఎంపీడీవో నరసింహారావు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శేషగిరి ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

మహిళ లేనిదే మనుగడలేదు

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు

నరసాపురం,మేజర్న్యూస్: ఒకప్పుడు వంటగదికే పరిమితమైన మహిళ రాజకీయంగా, వ్యాపార పరంగా ఎంతో ముందున్నారని మహిళ లేనిదే మానవ మనుగడ లేదు అన్నట్లు సమాజంలో ఎంతో మార్పు వచ్చిందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని పురపాలక సంఘము నందు గల మునిసిపల్ కౌన్సిలు హాలు నందు గురువారము మహిళా ప్రతినిధులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు చైర్ పర్సన్, బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను ఈ సందర్భంగా చైర్పర్సన్ సత్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా ప్రతినిధులకు కమీషనర్ శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్లో ఒకప్పుడు నామమాత్రంగా ఉండే మహిళలు ఈరోజు శాసించే స్థితికి ఎదిగారని అన్నారు. సాఫ్ట్వేర్ రంగంలోనూ, వ్యాపారంలోనూ మహిళలు ముందుంటున్నారని ఆమె అన్నారు.వైస్ చైర్ పర్సన్, మహిళా వార్డు కౌన్సిలర్స్ మహిళా కో-ఆప్షన్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం చేశారు. పురపాలక సంఘములో పని చేయుచున్న మహిళా ఉద్యోగులకు (ఆఫీసు, సచివాలయ, పి.హెచ్ వర్కర్లు, అవుట్ సోర్సింగ్ మెప్మా) ఉద్యోగులకు వారి ఉత్తమ విధి నిర్వాహణకు గానుసత్కరించారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం, మేజర్ న్యూస్: ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అర్హత పరీక్షకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 రిక్రూటింగ్ సంవత్సరానికి ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అర్హత పరీక్ష కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సీ ఈ ఈ)ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 13 నుండి ప్రారంభించడం జరిగిందని,మార్చి 22వ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్నుఅధికారిక వెబ్సైట్ www.joinindianarmy.nic.inలో నమోదు చేసుకోవాల న్నారు. కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సీఈఈ)ఆన్లైన్పరీక్షను నిర్దేశిత పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడు తుందని, అభ్యర్థులు దరఖాస్తు సమయంలో వారికి అనుకూలమైన సెంటర్నుఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.సి.ఇ.ఇ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను షార్ట్లిస్ట్ చేసి రిక్రూట్మెంట్ ర్యాలీ, ఫిజికల్ టెస్ట్లు, అడాప్టబిలిటీ, మెడికల్స్ టెస్టులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలు రిక్రూట్మెంట్ ర్యాలీకోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. పూర్తి వివరాలు కోసం వెబ్సైట్ పేజీ నందు పరిశీలించాలని తెలిపారు.ఆసక్తిగలఅభ్యర్థులందరూ సిఇఇ పరీక్షకు తప్పక నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

మండవల్లి, మేజర్ న్యూస్:-మండవల్లి మెయిన్ రోడ్ నందు గల కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు ఈనెల 8 తారీకున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం నాడు ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మరియు మండలంలోని వివిధ సొసైటీల మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. మండవల్లి బ్రాంచ్ మేనేజర్ రాజులపాటి సత్యనారాయణ మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడైతే గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని గుర్తుచేస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండవల్లి బ్రాంచ్ సూపర్వైజర్ ఉండవల్లి సాయికృష్ణ, సిబ్బంది, వినియోగదారులు మరియు వివిధ సంఘాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరి రైతులు సంక్షేమమే లక్ష్యం

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: కొబ్బరి రైతులు సంక్షేమమే లక్ష్యంగా కొబ్బరిబోర్డు పనిచేస్తుందని పలువురు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామంలో గురువారం కొబ్బరి రైతులు సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర కొబ్బరి రైతులు సమాఖ్య అధ్యక్షులు చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ అధ్యక్షుడు వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కొమర్ వేల్ మాట్లాడుతూ కొబ్బరి రైతుల సంక్షేమం కోసం కొబ్బరి అభివృద్ధి బోర్డు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా 250 మంది రైతులకు సుమారు 50 లక్షల రూపాయలు విలువైన పోటాష్, సూపర్, యూరియా ఎరువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసు మాట్లాడుతూ బాల్ కొబ్రా యూనిట్లు కు 75శాతం సబ్సిడీ ఉందని కొబ్బరి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస సి. పి. సి. అధ్యక్షులు శ్రీనివాస్, కోకోనట్ బోర్డు టెక్నికల్ ఆఫీసర్స్ కిరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు తరలింపుపై నిరసన

పెనుమంట్ర, మేజర్ న్యూస్:నత్త రామేశ్వరంలో యూనియన్ బ్యాంకు తరలింపు నిరసిస్తూ నత్తా రామేశ్వరం సెంటర్లో స్టేట్ హైవే రహదారిపై ఖాతాదారులు రాస్తారోకో నిర్వహించారు, గత కొన్ని సంవత్సరాలుగా నత్తా రామేశ్వరం, పంపన వారి పాలెం, గరువు 5 గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకు సేవలను నిర్వహించారు తర్వాత జాతీయబ్యాంకుల విలీనంలో భాగంగా యూనియన్ బ్యాంకుగా నత్తారామేశ్వరం బ్యాంకు పేరును మార్చారు,గ్రామీణ వాసులకు బ్యాంకు సేవలు అందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే మరో ప్రక్క బ్యాంకుని మా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే నత్తరామేశ్వరం యూనియన్ బ్యాంకు ను తీసేసి వేరే గ్రామంలో బ్యాంకులో విలీనం దిశగా ప్రయత్నించడం శోచనీయం,బ్యాంకు విలీనం వల్ల ఖాతాదారులకు గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు, పారి శ్రామిక ఖాతాదారులకు, తదితరులకు తీవ్ర ఇబ్బందులు వచ్చే అవ కాశం ఉన్నందున యూనియన్ బ్యాంకు వేరే గ్రామంలో విలీనం జరగ కుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని గురువారం నత్తా రామే శ్వరం యూనియన్ బ్యాంకు ఎదుట పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు, ఖాతాదా రులతో నిరసన నిర్వహించామని జరుగుతున్న నష్టంపై మీ చానల్స్ లో, పేపర్లలో ప్రచురించి డ్వాక్రా మహిళలకు ఖాతా దారులతో నిరసన నిర్వహించారు.ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసిన అనంతరం బ్యాంక్ మేనేజర్ విజయ్ కు వినతిపత్రం అందజేశారు, సంఘటన విషయం తెలుసుకొని పెనుమంట్ర మండల తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ నిరసన ప్రాంతానికి చేరుకోగా నరసమ్మ వ్యక్తం చేస్తున్న మహిళలు ఖా తాదారులు వారికి కూడా వినతిపత్రం అందజేశారు. వెలగల ధర్మారెడ్డి, టి ఎన్ వెంకట సత్య నారాయణ రెడ్డి, కేహెచ్ ఎం రెడ్డి, తుంపూడి విజెయ్ కుమార్,కర్రీ అన్నపూర్ణ, పి రామ లక్ష్మి, కుడిపూడి బేబీ, చవ్వకుల సునంద, సిహెచ్ అన్నమ్మ,సానబోయిన మణి పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి

పట్టిసీమ శివరాత్రి ఉత్సవాల్లో అపశృతి

పోలవరం, మేజర్ న్యూస్: పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. బుధవారం సాయంత్రం పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల విద్యుత్తు లైన్ లైటింగ్ పనులలో భాగంగా ఏటిగట్టుపై విద్యుత్తు లైన్లకు పైనుంచి వెళ్తున్న 11 కెవి వైర్లకు కనెక్షన్ ఇస్తూ పట్టిసీమ గ్రామానికి చెందిన పెంటపాటి హర్ష (22) ప్రమాదవశాస్తూ తీవ్ర గాయాలు పాలయ్యాడు. అతనిని 108 వాహనంలో పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. పోలవరం తహసిల్దార్ జీవి ప్రసాద్ సంఘటన ప్రాంతంలో దగ్గరుండి సహాయ చర్యలు అందించారు. విద్యుత్ ప్రమాదంలో తన కొడుకు మృత్యుపాలవడంతో బంధువుల రోదనలతో ఆసుపత్రి ఆవరణ విషాద భరితంగా మారింది. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

భీమవరం,మేజర్న్యూస్: మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు వెళితేనే అన్నింటా సమాన హక్కులు అమలు అయినప్పుడు మాత్రమే సమాజ అభివృద్ధి జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ డీజీవో దేవ సుధ, మున్సిపల్ కమిషనర్ శ్యామల అన్నారు ఈ సందర్భంగా ఐద్వా యూటీఎఫ్ శ్రామిక మహిళ రంగాల ఆధ్వర్యంలో త్యాగరాజు భవనంలో మహిళా సాధికారత సమాజ అభివృద్ధి అనే అంశంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్ కు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి కళ్యాణి అధ్యక్షత వహించారు . ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్యామల, సుధా మాట్లాడుతూ స్త్రీలు గడప దాటిన రోజుల నుంచి ఆకాశానికి ఎగిసిరి తమ సత్తా నిరూపించుకునే స్థాయికి ఎదిగారని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి పూర్ణ మాట్లాడుతూ అన్నింటి మహిళలు ముందుకు నడుస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో మహిళ రెండో పౌరురాలు గా పరిగణింప పడుతుందని అన్నారు. వైద్యారోగ్య శాఖ డిపిహెచ్ఎంఓ వెంకటరత్నం మాట్లాడుతూ స్త్రీలు నేటి సమాజంలో అధైర్యంగా కాక ధైర్యంగా ముందుకు నడవాలని వారు వారి మీద జరుగుతున్నటువంటి అకృత్యాలకు ప్రశ్నిస్తూ ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి అంగన్వాడి భక్త సంఘాల పరిస్థితి యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మహాలక్ష్మి డ్వాక్ర యానిమేటర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవిందమ్మ మదర్సా కమిటీ కన్వీనర్ మరియా భీమవరం రెండవ వార్డు కౌన్సిలర్ పాలవెల్లిమంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వరలక్ష్మి ఐదవ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ ఉదయ్ కుమారి అంగన్వాడి నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ వెంకటలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

మహిళా న్యాయవాదులు సహకరించుకోవాలి

- న్యాయ మూర్తి విజయ దుర్గ

నర్సాపురం,మేజర్న్యూస్:"మహిళా న్యాయవాదులు అందరూ కలిసికట్టుగా ఉండి ఒకరికొకరు సహకరించుకోవాలని" పదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ పి విజయ దుర్గ ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం మండల న్యాయ సేవా సంస్థ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో మహిళా న్యాయవాదులకు, మహిళా కోర్టు సిబ్బందికి నిర్వహించిన ఇండోర్ గేమ్స్ లో విజేతలకు బార్ అసోసియేషన్ తరఫున న్యాయమూర్తుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళా న్యాయవాదులకు, కోర్టుల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి, స్వీపర్లకు న్యాయమూర్తుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. స్వీపర్లకు రెడ్ క్రాస్ తరఫున రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్తో పాటు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వై శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్ వరలక్ష్మి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్ జి .కుమార్, సంస్థ సంఘ సేవకులు యనుముల సతీష్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అసమానతలు అతివల అభివృద్ధికి అడ్డంకి కాకూడదు

శ్రీ వాసవిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తాడేల్లిగూడెం,మేజర్న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. లీలాకుమారి విచ్చేసి 'ఇన్వెస్ట్ ఆన్ వుమన్ - యాక్సిలరేట్ ప్రోగ్రెస్' థీమ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థిక అసమానతలు అతివల అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నప్పుడు వారి పురోగతి ఆశించిన స్థాయిలో ఉండదన్నారు. దీనిని అధిగ మించడానికే ఈ సంవత్సరం మహిళల కోసం పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే నినాదాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో అద్వితీయ ప్రతిభా పాటవాలు ప్రదర్శించే మహిళల అభివృద్ధికి ఆర్థిక అసమానతలు అవరోధం కాకుండా చూడాలన్నారు. ఆర్థిక బలహీనతను ఎదుర్కొని స్త్రీలు పురోగమిస్తేనే సమాజ నిర్మాణం సరైన రీతిలో ఉంటుందని నిపుణులు కూడా చెబుతున్నారని తెలియజేసారు. మహిళల సామర్థ్యాన్ని పెంచుకునేలా చేసి వారిని బలోపేతం చేయడానికి అవసరమైన అవకాశాలను వారికి అందించడమే లక్ష్యంగా ఈ సంవత్సరపు థీమ్ అని తెలిపారు. అదే విధంగా ఇన్స్పైర్ ఇన్ క్లూజన్ అనే ప్రచారంలో భాగంగా మహిళలకు సంబంధించిన విషయాలు, ఔచిత్యం, సాధికారత భావాన్ని ప్రోత్సహించే విధంగా సమిష్టి ప్రపంచాన్ని రూపొందించడమే లక్ష్యంగా సాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల విద్యా అధికారి శ్రీమతి ఎంజ్యోతికూడాపాల్గొని ప్రసంగిం చారు. కళాశాల పాలక వర్గ అధ్యక్షులు గ్రంథి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర రావు, టెక్నికల్ డైరక్టర్ చెక్కా అప్పారావు తదితరుల మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ కో ఆర్డినేటర్లు డాక్టర్ పూర్ణిమ శర్మ, డాక్టర్ టి వి ఎన్ ఎల్ అశ్విని, పాలక వర్గ సభ్యులు శ్రీమతి రత్నావతి, శ్రీమతి వాణిశ్రీ, శ్రీమతి దివ్య, శ్రీమతి నాగరాణి, శ్రీమతి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

కేపీ పాలెంలో జనంలోకి జనసేన

మొగల్తూరు,మేజర్ న్యూస్ :మండలం లోని కేపీ పాలెం సౌత్ గ్రామం బెల్లపుకొండ వారి మెరక నుండి అల్లంవారి మెరక వరకు "జనంలోకి జనసేన"గురువారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారకరామారావు, పులి భుజంగరావు, బెల్లంకొండ నాయుడు, లక్కు బాబీ, గంటా కృష్ణ, అందే దొరబాబు, అందే వెంకటలక్ష్మి, మల్లిపూడి సత్యనారాయణ, అల్లం మెహర్ బాబు, అందే పద్మాజీ రావు తదితరులుపాల్గొన్నారు.